بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 01.05.2015 (Telugu)

**సకల లోకాల సంరక్షకుని ప్రతిరూపమగుటకు స్వహస్తముతో పని చేయుము, పేదల సేవ చేయుము. కేవలము స్వపక్షము వారికే కాక ఇతరుల సేవ కూడ చేయుము. జాతిని పరస్పరము గట్టిగా జోడించుటకు ఇందులో విస్తృత ఫలితములు గలవు. ఒకరు మరొకరికి సహాయము చేయుటను సమాజములోని ప్రతి ఒక్కరు అవలంభించినచో ఒక సుఖ శాంతులు గల సమాజము ఏర్పడును.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 01.05.2015 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత సంఘటనలను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు వివరించుచు చాలా సున్నితముగా ఒక విశ్వాసి విశ్వాసమును సన్మార్గముపై నడిపించుటకు కారణమగు విషయములను వెలికితీసెదరు. తద్వారా అతడు దైవ ధర్మము. ధర్మ వాస్తవికతను గుర్తించి, అర్థము చేసుకొనును. ఒక సారి వారు తమ ఒక ఉపన్యాసములో ఆయతుల్ కుర్సి సూక్తిని వివరించుచుండిరి. لَهُ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ مَنْ ذَا الَّذِي يَشْفَعُ عِنْدَهُ إِلَّا بِإِذْنِهِ భాగమును విశ్లేషించుచు ఇట్లనిరి. భూమ్యాకాశములలోని సర్వము తన స్వంతమైన ఉనికి మీ యజమాని అయినప్పుడు అతనికెదురుగా మరొకనిని మీరెలా యజమాని చేసుకొందురో చెప్పగలరు. దేవుడు తప్ప మరెవరిని పూజించము, ఆరాధించమని ప్రజలందురు. కాని వారు దేవుని సమీపులైనందున వారి పేరున కానుకలు ఇత్తుము, కోరికలు కోరెదము. వారు మా పట్ల దేవుని ఆస్థానములో సిఫారసు చేయుదురని అందురు. మా ఆదేశము లేనిదే ఎవరు సిఫారసు చేయలేరు. నేటి కాలములో మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కంటే గొప్ప వ్యక్తి ఎవరున్నారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సారి నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ గారి కుమారుడు అబ్దుర్రహీమ్ అనారోగ్యమునకు గైరునప్పుడు దుఆ చేసిరి. ఇతడు జీవించడని దైవవాణి అందినది. నవాబ్ గారు తమ సర్వమును వీడి ఖాదియాన్ వచ్చుచున్నారు. వారి కుమారుడు మృతి చెందినచో వారు ఆపదలో పడుదురేమోనని వారు భావించిరి. కనుక నేనీ బాలుని కొరకు సిఫారసు చేయుచున్నానని దైవ ఆస్థానములో వారనిరి. مَنْ ذَا الَّذِي يَشْفَعُ عِنْدَهُ إِلَّا بِإِذْنِهِ దైవవాణి అందినది. నా అనుమతి లేనిదే సిఫారసు చేయువాడు నీవెవడవు. మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంత గొప్ప వ్యక్తో గ్రహించగలరు. పదమూడు వందల సంవత్సరముల నుండి ప్రపంచము వారి కొరకు నిరీక్షించెను. వారు సిఫారసు చేసినప్పుడు కూడ అనుమతి లేనిదే సిఫారసు చేయుటకు నీవెవడవని అల్లాహ్ అనెను. ఈ దైవవాణి అందినప్పుడు నేను పడిపోయి, శరీరమును వణకడం మొదలైనది. నా ప్రాణము పోవుచుండెను. కాని ఈ స్థితి అయినప్పుడు అల్లాహ్

ఇట్లనెను. మేము సిఫారసుకు అనుమతించుచున్నాము. సిఫారసు చేయుము. అనంతరం వారు సిఫారసు చేయగా అబ్దుర్రహీమ్ గారికి స్వస్థత కలిగెను. ఇది అల్లాహ్ కృప. సిఫారసునకు అనుమతి లభించినది. మసీహ్ మౌవూద్ వంటి వ్యక్తి సిఫారసు చేయుటకు నీవెవడవని అనబడినప్పుడు సిఫారసు చేయుటకు తమను తాము పెద్దలుగా చెప్పుకునే వారి స్థితి ఎంత. కనుక ప్రతి అహ్మదీ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా అనుమతి లభించినప్పుడే సిఫారసు చేయబడునని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ప్రవచించిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ ఎలా తన ప్రకృతి విచిత్రములను చూపునో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఒక ఉదాహరణను తెలుపుచు ఇట్లనిరి. ఒక సారి వారికి దగ్గు అధికమ్యెను. వారికి మందులు అందించే బాధ్యత నాకు అప్పగించబడెను. సలహాలో భాగంగా అది తినకూడదు, ఇది తినకూడదని కూడ నేను మనవి చేసేవాడిని. ఆంగ్ల మందులతో పాటు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్హు ఔషధములు కూడ సిద్ధము చేసి ఉపయోగించేవారు. అయినను దగ్గు పెరుగుచూనే యుండెను. ఇది క్రీ.శ.1907 సంఘటన. వారి దగ్గును వార్త చదివి మార్గభ్రష్టుడు అబ్దుల్ హకీమ్ మిర్జా గారు ఊపిరితిత్తుల వ్యాధితో మరణింతురని వ్రాసెను. కనుక అతనికి ఏ విధముగానైనా ఆనందము కలుగకూడదని మేము ఆలోచించేవారము. కాని వారికి దగ్గు బాధ చాలా తీవ్రముగా యుండెను. ఒక సారి ఒక మిత్రుడు వచ్చుచు కానుకగా కొన్ని ఫలములు తీసుకొచ్చెను. నేను వాటిని హుజూర్ గారి సేవలో పెట్టినాను. వాటిలో నుండి వారు అరటి పండు తీసుకొనిరి. నేను వారికి మందులు అందించుచున్నందుకు లేదా నాకు శిక్షణ ఇచ్చుటకు ఇది దగ్గులో తినవచ్చునా అని నన్ను అడిగిరి. మంచిది కాదని నేనన్నాను. కాని వారు హాస్యించి పొట్టు తీసి తిన సాగిరి. దగ్గు చాలా తీవ్రముగా యున్నది, ఇది మంచిది కాదని నేను మరల అన్నాను. అయినను వారు చిరునవ్వుతో తినుచుండిరి. నేను నా అమాయకత్వము వలన తినకూడదని మరల పట్టుబట్టినాను. అప్పుడు వారు చిరునవ్వుతో ఇట్లనిరి. "దగ్గు దూరమైనదని" నాకు దైవవాణి అందినది. వెంటనే దగ్గు దూరమైనది. వాస్తవానికి అప్పుడు వారు ఎటువంటి మందు తినలేదు, లేదా పత్తెము కాని చేయలేదు. అంతకు ముందు ఒక నెల నుండి చికిత్స చేయబడినా దగ్గు దూరము కాలేదు. ఇది దైవ మహిమ.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఈ ఉదాహరణ తర్వాత లేఖ్రామ్ గురించి విశ్వాసమునకు తాజాదనము అందించు మరో ఉదాహరణ తెలిపిరి. స్వస్థతకు అన్ని మార్గములు అనుకూలముగా యున్నను వ్యాధి తీవ్రమగునను విషయములో లేఖ్రామ్ సంఘటన ఉదహరించబడును. లేఖ్రామ్ విషయములో పండుగ తెల్లారి అతను మృతి చెందునని అల్లాహ్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు సువార్త వాణి అందించెను. వాస్తవానికి బాహ్య స్థితులు అందుకు విరుద్ధముగా యుండెను. 6 మార్చికి అతని మృతి నిర్ణయించబడెను. అతడు ప్రయాణములో యుండినను లాహోర్‌కు చేరుకొనెను. నిర్ణీత ఘడియలో హతమార్చబడెను. ఆరోగ్యము, రక్షణ వసతులు యున్నను మానవుడు మృతిచెందుననుటకు ఈ ఉదాహరణ ఇవ్వబడును. అల్లాహ్ మానవుని కార్యములలో జోక్యము చేసుకొనును. అతడు కోరిన విధముగా అతడు కోరిన వేళ తన ప్రకృతిని ప్రదర్శించును.

చి॥ మిర్జా ముబారక్ అహ్మద్ సంఘటనను ప్రస్తావించుచు వారిట్లనిరి. ముబారక్ అహ్మద్ నామము గల మా చిన్న సోదరుడుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతన్ని ఎంతో ప్రేమించేవారు. మా బాల్యములో కోళ్లు పంచే కోరిక మాకు కలిగిన విషయము నాకు గుర్తున్నది. వేకువజామున మేము వెళ్లి కోళ్ల గూళ్లను తెరిచి గుడ్లు లెక్కించేవాళ్లము. నా కోళ్లు ఇన్ని గుడ్లు ఇచ్చినావని గర్వపడేవారము. మా ఈ ఆనందములో

స్వర్గీయ ముబారక్ అహ్మద్ కూడ పాల్గొనేవారు. స్వర్గీయ ముబారక్ అహ్మద్ వ్యాధికి గురైనప్పుడు నాయనమ్మ (వీరి సంరక్షణ కొరకు సియల్కోట్ నివాసురాలైన ఒక స్త్రీ నిమచింమబడిరి. వారిని నాయనమ్మ అనేవారము) చాలా దుర్గంధముగా నున్న స్థలము అనగా కోళ్ల దగ్గరకు తరచు వెళ్లి అక్కడే వుంటున్నందున ఇతనికి ఈ వ్యాధి సోకినదని అనిరి. ఈ విషయము విని కోళ్లను లెక్కించి వాటి ధరను పిల్లలకు చెల్లించి కోళ్లను జిబహ్ చేసి సేవించవలెనని హజ్రత్ గారు అమ్మాజాన్‌తో అనిరి. అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు ముబారక్ అహ్మద్ ఎంతో ప్రియుడై యుండెను. కాని ఇంతి ప్రియుడైన కుమారుని స్వస్థతకు ఎంతో కృషి చేసినను అతడు మృతి చెందెను. ఈ దృశ్యమును హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు అనేక చోట్ల వివరించినారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతని స్వస్థతకు ఎంత శ్రద్ధ చూపిరనగా, ఎంత కష్టపడిరనగా అతడు మరణించినచో వారు భరించలేక పోవుదురని ప్రజలు భావించిరి. హజ్రత్ ఖలీఫతుల్ (మసీహుల్) అవ్వల్ (రజి) ఎంతో ధైర్యము, సాహస గలవారైయుండిరి. ముబారక్ అహ్మద్ మరణించిన రోజున వారు వేకువజామున నమాజ్ చదివించి, ముబారక్ అహ్మద్‌ను పరామర్శించడానికి వచ్చిరి. ముబారక్ అహ్మద్‌కు అప్పుడు మందులు అందించి, ఆలనా పాలనా  చూసుకునే బాధ్యత నాకు అప్పగించి యుండిరి. నేను నమాజ్ తర్వాత హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ (రజి) ను నా వెంట తీసుకొచ్చితిని. నేను, హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ (రజి), డా॥ మిర్జా యాకూబ్ బేగ్ గారు, బహుశ డా॥ ఖలీఫా రషీదుద్దీన్ గారు కూడ యుండిరి. హజ్రత్ ఖలీఫతుల్ (మసీహుల్) అవ్వల్ (రజి) రాగానే బాలుని ఆరోగ్యము మంచిగా యున్నట్లు అనిపించుచున్నది. బాలుడు నిద్రించుచున్నాడని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనిరి. వాస్తవానికి అది తుది సమయమైయుండెను. నేను హజ్రత్ ఖలీఫతుల్ (మసీహుల్) అవ్వల్ (రజి) ను తీసుకొచ్చినప్పుడు ముబారక్ అహ్మద్ తల ఉత్తరము వైపు, పాదములు దక్షిణము వైపు యుండెను. హజ్రత్ ఖలీఫతుల్ (మసీహుల్) అవ్వల్ (రజి) ఎడమ వైపు నిలబడిరి. వారు నాడిని పట్టుకోగా నాడి నడుచుచున్నట్లు అనిపించలేదు. అప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో హుజూర్ ముష్క్ ఇవ్వగలరని హుజూర్‌తో వారనిరి. తన చెయ్యిని మోచేయి వద్ద పెట్టి నాడిని చూచుటకు ప్రయత్నించిరి. కాని అక్కడ కూడ కనిపించలేదు. వారప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఉద్దేశించి హుజూర్ ముష్క్ త్వరగా ఇవ్వగలరని అనిరి. మరల తన చెయ్యిని సంకలో పెట్టి నాడిని పరీక్షించిరి. అక్కడ కూడ కనిపించనందుకు ఆందోళన చెంది హుజూర్ ముష్క్ త్వరగా ఇవ్వగలరని అనిరి. అప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తాళం చెవిల గుచ్చలో పెట్టె తాళం చెవి వెతికి పెట్టె తెరుచుచుండిరి. చివరి సారి హజ్రత్ మౌల్వీ గారు ఆందోళనతో హుజూర్ ముష్క్ త్వరగా ఇవ్వగరని అన్నప్పుడు ముబారక్ అహ్మద్ మృతిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తట్టుకోలేరని భావించి సాహసి అయినను హజ్రత్ ఖలీఫా అవ్వల్ (రజి) పాదములు వణికి నిలబడలేక నేలపై కూర్చొనిరి. హృదయము దగ్గర నాడి నడుచుచున్నదని వారు భావించిరి. కనుక ముష్క్‌తో శక్తిని ప్రవహింపజేయవచ్చును. కాని వారి మాటలతో ఈ ఆశ నిరాశేనని తెలియుచుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వణుకుచున్న  వారి మాటను విని, అర్థము చేసుకొని ముబారక్ అహ్మద్ చివరి సమయమని గ్రహించి పెట్టె తెరవలేదు. మౌల్వీ గారు! బాలుడు మృతిచెందినట్లున్నాడని వారనిరి. మీరెందుకు ఇంత ఆందోళన చెందుచున్నారు. ఈ బాలడు దేవుని న్యాసము. అతడే మనకిచ్చెను. అతడు తన న్యాసమును తీసుకున్నాడు. మాకెలా అభ్యంతరముండును. మేము అల్లాహ్ ఇష్టముపై పూర్తిగా రాజీపడుదుము. అప్పుడు వెంటనే వారు కూర్చొని మిత్రులకు ఉత్తరములు వ్రాయడం మొదలు పెట్టిరి.

మరో చోట హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) దీని గురించే ఖాదియాన్ వాసులనుద్దేశించి ఇట్లనిరి. హ్రజత్ మౌల్వీ అబ్దుల్ కరీమ్ గారి చికిత్స, ముబారక్ అహ్మద్ చికిత్సలో హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంత శ్రద్ధ చూపిరో ఇక్కడ నివసించే వారు చూసేయుండవచ్చును. తమ సంస్థ ప్రగతి వీరిపైనే ఆధారపడి యున్నదని తిలకించేవారు భావించేవారు. ఎలా చికిత్స చేయాలి, ఏ ఏ చికిత్స చేయాలి అని మాత్రమే ఆ రోజులలో ప్రస్తావన జరిగేది. కాని వారి మరణము సమయమున ఏమి జరిగినది ? వారి స్థితి ఎట్లు మారినదనగా ఆశ్చర్యము కలుగును. ఎంత ఉత్సాహము యుండెననగా పొద్దంతా వారి చికిత్స గురించే ప్రస్తావన జరిగేది. మౌల్వీ అబ్దుల్ కరీమ్ గారి మరణము సమయమున కూడ, చి॥ ముబారక్ అహ్మద్ మరణము సమయమున వారు హాస్యముతో, సంతోషముతో అల్లాహ్ ముందే వారి మరణము గురించి సూచించినాడని ఉపన్యాసము చేసేవారు.

ఈ సంఘటనను వారు మరో చోట ఈ విధముగా కూడా ప్రస్తావించినారు. ముబారక్ అహ్మద్ మరణము తర్వాత వారు బయటకు వచ్చిరి. బయట ప్రజలు యుండిరి. బయటకు వచ్చి కూర్చొని వారిట్లు ఉపన్యసించిరి. ఇది అల్లాహ్ తరపున ఒక పరీక్ష. ఇటువంటి పరీక్షలలో మన సంస్థ బాధ పడకూడదు. చిన్న వయసులో మరణించునని ముబారక్ అహ్మద్ గురించి నాకు దైవవాణి అందియుండెను. కనుక దేవుని సంకేతము పూర్తి అయినందున ఇది హర్షించదగ్గ విషయము. ఈ సందర్భము హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితములోని వివిధ కోణములను తెలియపరచును. బాలుని చికిత్స పట్ల వ్యాకులత, తమ సమీప మిత్రుని చికిత్స పట్ల ఇంత శ్రద్ధ చూపిన అనంతరం సంకేతలములు పూర్తి అయినందున హర్షము వ్యక్తపరచుట. దైవ నిర్ణయము జయించినందున ఏమి కాలేదు అన్నట్లు వ్యవహరించుట. అనంతరం అల్లాహ్ వైపు శ్రద్ధ కలిగి, గొప్ప లక్ష్యములను అందుకొనుటకు శక్తిమేర కృషి చేయాలని సంస్థకు సభ్యులను ఆదేశించిరి. ముందే తెలిపిన అల్లాహ్ వార్తలు పూర్తి అయినందున ఒక వైపు సంతృప్తి మరో వైపు మానవ సేవ చేయు అవసరము, దానికి పూర్తి శ్రద్ధ వహించవలెనని సూచించిరి.

అల్లాహ్ సంరక్షణ తెలియుటకు ప్రజా సేవ చేయవలెనను విషయము గురించి హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ మరో సంఘటనను ఇట్లు తెలిపిరి. నేనొక దృశ్యము ఎన్నడు మరచిపోను. అప్పుడు నేను చిన్న వాడినే అనగా నా వయసు 16,17 సం॥ లుండెను. అప్పుడు కొన్ని నెలలు నిండిన మా చిన్న సోదరి మరణించెను. అంత్యక్రియ ప్రార్థన తర్వాత భౌతికకాయాన్ని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన చేతులలో తీసుకొనిరి. అప్పుడు మిర్జా ఇస్మాయిల్ గారు ముందుకు వచ్చి హుజూర్ నేను ఎత్తుకుంటాను, నాకివ్వగలరని అనిరి. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తిరిగి వారి వైపు చూచి ఇది నా కూతురు అని అనిరి. అనగా కూతురు అయినందున భౌతికంగా చేయగల చివరి సేవ ఏమనగా నేను స్వయముగా ఎత్తుకొని, తీసుకపోవుట. హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) దీనితో తేల్చిన ఫలితమేమనగా మీరు సకల లోకాల సంరక్షకునికి ప్రతి రూపపము కాదలచినచో ప్రజా సేవ చేయుట మీకు అనివార్యము. మీరు మత సేవకు పూర్తి అస్తిపాస్తులు అంకితము చేసినచో, తమ ఆదాయము మొత్తమును ఇస్లాం ప్రచారమనకు అందించినచో యజమానికి ప్రతిరూపమగుదురు. కాని సకల లోకాల సంరక్షకునికి ప్రతి రూపము కాలేరు. ఎందుకనగా సకల లోకాల సంరక్షకునికి ప్రతి రూపము అగుటకు స్వహస్తముతో పనిచేయుము, పేదల సేవ చేయుము. దీనిని గమనించినచో ఇందులో విశాల ఫలితములు గలవు. అవి జాతిని పరస్పరము ఐక్యము చేయును. పరస్పరము సేవ చేయు, సమాజములో

ఒక బాగమై ఆచరించుటకు, సంతోషకర సమాజము ఏర్పడుటకు కారణమగును.

నమ్మకము, దుఆ ఆమోదమును చెందిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు గల నమ్మకము గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఒక సంఘటన ఇట్లు తెలిపిరి. ఒక సారి కపూర్థలా నగరములో అహ్మదీయుల, అహ్మదియేతరుల మధ్య మస్జిద్ విషయములో ఒక వాజ్యము నడుచుచుండెను. ఏ సంబంధిత న్యాయమూర్తి వద్ద ఈ వాజ్యము యుండెనో అతడు వ్యతిరేకత వ్యక్తము చేయడం మొదలు పెట్టెను. కనుక కపూర్థలా సంస్థ సభ్యులు ఆందోళన చెంది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు దుఆ కొరకు ఉత్తరము వ్రాసిరి. నేను సత్యవంతున్ని అయినచో మస్జిద్ మీకు లభించునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమాధానముగా వ్రాసిరి. కాని న్యాయమూర్తి తన వ్యతిరేకతను కొనసాగించుచు, తుదకు అహ్మదీయులకు వ్యతిరేకముగా తీర్పు వ్రాసెను. కాని మరుసటి రోజు తీర్పు వినిపించుటకు న్యాయస్థానము పోవుటకు సిద్ధమగుచుండగా నాకు బూట్లు తొడిగించమని నౌకరుతో అనెను. నౌకరు ఒక్క బూటు తొడిగించి రెండవ బూటు తొడిగించబోవుచుండెను. అప్పుడు కట్ అని ధ్వని వచ్చెను. అతను తల పైకి లేపి చూడగా న్యామూర్తి గుండె ఆగిపోయెను. అతను మరణించిన తర్వాత మరో న్యాయమూర్తి నియమించబడెను. అతడు గత తీర్పును మార్చి అహ్మదియ్య సంస్థ పక్షమున తీర్పు వెలువడించెను. అది మిత్రులకు గొప్ప సంకేతమయ్యెను. వారి విశ్వాసము ఆకాశమునకు చేరెను. తన సందేశహరుల ద్వారా వరుసగా పరోక్ష వార్తలు అందించుట అల్లాహ్ పద్ధతి. అవి కార్యరూపం దాల్చినచో విశ్వాసుల విశ్వాసము రెట్టింపగును. పరోక్ష వార్తల ఫలితము వల్లనే ప్రజలు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహిసవల్లంను విశ్వసించిరి. వారి హృదయములు ఎంత దృఢమైనవనగా ప్రజలు మృత్యువును చూచి రోధింతురు, కాని అనుచరులలో ఎవరికైనా మృత్యువు దైవ మార్గములో ఎదురైనచో అనందముతో గంతులేసి فزت ورب الكعبة అనగా కాబా సంరక్షకుని ప్రమాణము నేను సఫలమైనానని అనేవారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సత్య స్వప్నము కొన్ని నిమిషములలోనే పూర్తి అయిన విషయమును హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లు తెలిపిరి. ఒక్కో సారి జాగారములోనే ఒక దృశ్యము చూపబడును. కాని అది అటులనే పూర్తి అగును. అది సూర్యోదయము వలె అల్లాహ్ చూపబడినట్లే పూర్తి అగును. వీటి ఉదాహరణలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యస్వప్నములో మనకు కనిపించును.

ఒక సారి ముబారక్ అహ్మద్ ఒక చాప వద్ద పడిపోయి, తీవ్ర గాయాల పాలైనట్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య స్వప్నములో చూచిరి. ఈ సత్య స్వప్నము చూచి ఇంకా మూడు నిమిషలు గడవక ముందే ముబారక్ అహ్మద్ చాప వద్ద నిలిచి యుండగా కాలు జారి పడిపోగా తీవ్ర గాయమయ్యెను. తద్వారా అతని దుస్తులు రక్తములో నిండిపోయినవి.

ఖాదియాన్ ఆరంభ కాలపు దృశ్యము, ఖాదియాన్ ప్రగతి, సంస్థ ప్రగతిని ప్రస్తావించుచు వారిట్లనిరి. ఒకప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వెంట ఎవరు లేకుండిరి. అనంతరం ఒక కాలము వచ్చెను. అప్పుడు వేలాది మంది యుండిరి. ఇప్పుడు లక్షల మంది యున్నారు. ఒకప్పుడు పంజాబ్‌లో కూడ ఎవరు వారి అభిమానులు లేకుండిరి. ఇప్పుడు పంజాబ్‌లోనే కాదు ప్రపంచములోని అన్ని ఉపఖండములలో అహ్మదీయులు వ్యాపించిరి. ప్రపంచము నమ్మనిచో, ఈ విషయము నిజము కానిచో ఇంత మంది ఎక్కడి నుంచి వచ్చిరి ? ఎమ్ము, అహ్మదియ్య సంస్థను, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ప్రపంచము నమ్మనిచో ఇంత మంది ఎక్కడి నుంచి వచ్చినారు. ఇప్పుడు అల్లాహ్ కృపానుసారము దేశములకు దేశములే

అహ్మదీయులగుచున్నాయి. లేదా అక్కడ అహ్మదియ్యత్ శరవేగంగా వ్యాపించుచున్నది.

కనుక ఈ సంఘటనలు నిశ్చయముగా విశ్వాసము, నమ్మకమును రెట్టింపు చేయును. అల్లాహ్ మనందరిని విశ్వాసము, నమ్మకములో పెంచుతూ పోవును గాక!

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ శ్రీమతి నసీమ్ మహ్మూద్ భర్త మహ్మూద్ అహ్మద్ షాహ్ కరాచి నివాసుల మృతిని ప్రస్తావించిరి. వారు 27 ఏప్రిల్ 2015 తేదీన 58 సంవత్సరముల ఆయువులో కేన్సర్ వ్యాధితో మృతి చెందిరి. కీ.శే.ల సత్కార్యములు, సేవలను హుజూర్ ప్రస్తావించి వారి స్థాయిని అల్లాహ్ పెంచాలని, వారి సంతానము వారి సత్కార్యములను కొనసాగించుచు దైవానుగ్రహము పొందాలని దుఆ చేసిరి. అల్లాహ్ వారి దుఆలకు వారిని వారసులుగా చేయుగాక! *(ఆమీన్)*

✡ ✡ ✡

*Summarised by: Majlis Ansarullah Bharat*
*Translated By Hafiz Syed Rasool Niyaz For Telugu Desk*
*From: Nazarath Nashr-O-Isha'ath, Qadian, Distt:Gurdaspur, Pin:143516, Punjab*

**సయ్యద్నా హుజూరె అన్వర్ ఆమోదముతో మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ 25 జూలై 2015 నుండి 15 అక్టోబర్ 2015 వరకు డైమండ్ జూబ్లి (వజ్రోత్సవము) జరుపుకుంటున్నది.**